


సౌందర్యకి పెళ్ళి అయి - ఆ శుభ కార్యం కాస్తా పూర్తయి నెల అయిందంతే।

"ఇల్లు దొరికింది. సౌందర్యని పంపండి" అంటూ భర్త విశ్వం ఉత్తరం వ్రాస్తే, సౌందర్య ఎన్ని సుందర నందనాలకు విత్తులు వేసుకుంది మనస్సులో! ఎన్ని ఆశల సౌధాలు నిర్మించుకుందని అతి చిన్న మెదడులో!!

చిన్న ఇల్లు - రెండే గదులు కావచ్చు! స్వర్గానికి ఆ గదులు

# అల్పహారికులు


కథా నిలయం

పక్షులు అవి మరిచిపోయింది. ఆ ఇంటిని 'ఎలా సర్దుకోవాలి? ఏ ఏ వస్తువులతో అలంకరించాలి?' మొదలుగాగల ఆలోచనల తోరణాల మధ్య పుట్టిన ఆనువచ్చుని విప్ల వంలో కొట్టుమిట్టాడింది.

వయసు మీదపడితే కోరికలు శత సహస్ర నక్షత్రాలై శరీరాకా శంలో వెన్నెల పందిరి వేస్తాయి. పెళ్ళి అనే తంతు ఆ పందిరికి ముత్యాల తోరణాలు అల్లి రత్నాల రంగవల్లులు దిద్దుతుంది.

ఎవరో ముక్కూ మొహం ఎరగని పరాయి మనిషి భర్తగా మారి, మెడలో తాళికట్టి, ఒడిలో చోటిచ్చి చెవిలో గుసగుసలు విప్పితే, ఆ గుసగుసలు పూర్తి కావల్సిన ఏ మహా కావ్యానికో ముందుమాటలవుతాయి!

ఆడపిల్లగా పుట్టడం ఎంత అదృష్టం! తన జీవితాన్ని తాను ధరిస్తూ, మరొకరి జీవితాన్ని కాపిస్తూ-భరిస్తూ, నిత్య నూత నంగా అనుభవాల పుట్టల మధ్య-

జ్ఞాపకాల కుబుసాలు విప్పుకుంటూ విద్రపోయే త్రాచులా....

సౌందర్యకి నవ్వొచ్చింది. తను త్రాచుపామా? కాదే! వానపామా? ఏమో! కాదు - ఆడపిల్ల వానపామే!

తమ్ముణ్ణి తోడు తీసుకుని, తండ్రీ తల్లీ కాకినాడనుంచి సామర్లకోట దాకా వచ్చి సెండాఫ్ యిస్తూంటే సౌందర్య రైలెక్కిందిం.

'తల్లి చదివిన నీతుల శతకం, తండ్రి చెప్పిన ధైర్యం సారెగా మోసుకు వెడుతున్నాను' అనుకుంది సౌందర్య.

తెల్లవారేటప్పటికి సికింద్రాబాద్‌లో దిగారు సౌందర్య, తమ్ముడు కామేశం.

విశ్వం స్టేషన్‌కి వచ్చాడు... సామాన్లు దించే ప్రయత్నంలో సౌందర్య భుజం మీద చెయ్యి వేశాడు.

"ఏమిటిది? కంపార్టుమెంటులో జనం ఉన్నారు!"

"ఉదయ సౌందర్యాన్ని మూట గట్టుకు వచ్చావ్! మంచులో స్నానం చేసిన మందారంలా ఉన్నావ్!"

"ఇవన్నీ మీ ఉత్తరాల్లో చదివిన మాటలే!" సౌందర్య నవ్వేసింది.

"ట్రయిన్ దిగుతావా? ఎత్తుకుని దింపమంటావా?"

"ట్రయిన్ కదుల్తుందే అక్కా!" కామేశం క్రిందనుంచి సగం విసుగ్గా అన్నాడు.

"టికెట్ వెనుకున్నారా!"

"నా దగ్గర వుందిలే."

కామేశం రెండురోజులు ఉండి తిరిగి కాకినాడ వెళ్ళిపోయాడు.

సౌందర్యకీ, విశ్వానికీ అడ్డూ అదుపూ లేదు. కొత్తదంపతులు అనే మాట లోతుల్లోకు వెళ్ళి పరీక్షించి టీకా తాత్పర్యాలు తెలుసుకోవాలని ఒట్లూ, ప్రమాణాలూ చేసుకున్నారు. నవ్వులతో, కేరింతలతో గదులు ప్రతిధ్వనించేటట్టు తృళ్ళిపడ్డారు.

"కొత్తకాపురం పెట్టావని మా వాళ్ళు పార్టీ ఇమ్మంటున్నారు" అన్నాడు విశ్వం.

"మీ వాళ్ళా! వాళ్ళెవరు?"

"ఆఫీసులో స్నేహితులు"

"పార్టీ ఎందుకంట!"

"నీ చేతి వంటకాలు తిని - మనిద్దర్నీ పక్కపక్కన మంచో బెట్టిచూసి 'ఆదర్శదంపతులు, అనురాగ శిఖరాలు అందుకోబోయే కొత్తతరం వాళ్ళు' అంటూ పొగడ్డానికి."

ఆ విషయాలు మనకి తెలియాలిగానీ, వాళ్ళకెందుకట?"

"అదో ఆచారం. ఏంచేస్తాం!"

"సరే- కానివ్వండి!"

విశ్వం ఆ సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చి, రాబోయే ఆదివారం పార్టీ దినంగా ప్రకటించాడు. సౌందర్య లోపలికి వెళ్ళి కాఫీకలిపి తెచ్చి కాఫీ కప్పుతో పాటు ఓ 'వైట్ పాసర్' సమర్పించింది.

"ఇదేమిటి?"

"ఆదివారంనాడు జరిగే తతంగానికి కావల్సిన సరంజామా!"

"అది సరె. అన్నిటితో పాటు మల్లెపువ్వులూ, కొత్తచీరా వ్రాశావ్?"

"మిగిలినవి మీ స్నేహితుల కోసం- ఈ రెండు మీ కోసం." నవ్వేసింది.

"నేను చీర కట్టుకుని, పువ్వులు పెట్టుకోవాలనా?"

"నేను కట్టుకుంటే చూసి ఆనందించడం మీ కోసం."

విశ్వం నవ్వేశాడు. సౌందర్య శృతి కల్పింది.

◆ ◆ ◆

ఆదివారం రానే వచ్చింది. విశ్వం స్నేహితులు, ప్రాణస్నేహితులు, ఆఫీస్ కొలీగ్స్, వారిభార్యలు మొత్తం జనాభా ఇరవైమంది.

సౌందర్య మధ్యాహ్నం రెండు గంటలకు వంటలక్కగా మారి, టిఫిన్లు చేస్తూ, చిరాకేసినప్పుడు పార్టీకి వస్తూన్న వాళ్ళనీ, పని తెమలక క్రిందా మీదా అవుతూ విశ్వాన్నీ, మనసులో తిట్టుకుంటూ పబ్బం గడిపింది.

నాలుగు గంటలకు సౌందర్య వంటలక్క వేషం మార్చేసి స్నానం చేసి ముందు గదిలో ప్రక్కింట్లో తీసుకున్న కుర్చీలు అమర్చి, టేబిల్ పరిచి ఆర్గనైజర్‌గా మారింది. అరగంట తర్వాత 'హోస్టెస్'గా తయారయ్యింది.

ఐదుగంటలకు విశ్వం ఆటోలో వచ్చి ముందు గదిలో పార్టీకి అమర్చిన తీరు చూసి, ముగ్ధుడై లోపలికి వెళ్ళి అద్దం ముందు జాకెట్ తొడుక్కుంటున్న సౌందర్యని వెనకనుంచి వాటేసుకుని— సౌందర్య అదిరిపడి విదిల్చిన చేయి దెబ్బతిని, అందుకు ప్రతిగా వేడిముద్దు వాడిగా బదులు తీసుకుని, సౌందర్యని కితకితలు పెట్టాడు.

"ఏమిటది?"

"కోరిక."

"బావుంది."

"అయితే మరొకసారి...."

"స్వామీ! ఆగండి- రాత్రి అవుతుంది- బాగా పొద్దు పోతుంది. అప్పటికి గెస్ట్ లందరూ వెళ్ళిపోతారు." నవ్వుతూ అంది.

"యస్ మేడమ్."

(మిగతా కథ 50 వ పేజీలో)

అల్కహాలికులు..........13 వ పేజీ తరువాయి

గంట తర్వాత పార్టీకి ఒక్కొక్కళ్ళే వచ్చారు. వచ్చిన ప్రతి వాళ్ళూ బహుమతులు తీసుకొని వచ్చారు.

ఆఖరుగా విశ్వం ఆఫీసర్ జగన్మోహనరావు సతీమణితో వచ్చాడు. విశ్వం ఎక్కడలేని వినమ్రతతో వాళ్ళని ఆహ్వానించాడు. మిసెస్ జగన్మోహనరావుని సౌందర్య లోపలికి తీసుకువెళ్ళింది. మిసెస్ జగన్మోహనరావు అసలు పేరు సరస.

సౌందర్య అందం చూసి సరస అసూయపడింది.

ఆఫీసులో గుమాస్తా పెళ్ళాం అంతంత మాత్రంగా వుండాలిగాని, కళ్ళు చెదిరె అందగత్తె కావడంతో బాధ కాదు-ఈర్ష్యనే పుట్టిస్తుంది.

సరసకి స్వీటు గొట్రుగా, హాటు చేదగా అనిపించింది.

ఇక జగన్మోహనరావు విశ్వాన్ని, విశ్వం పక్కన నిలబడ్డ సౌందర్యని చూసి ఆఫీసర్ అనే దర్పం మర్చిపోయి, సౌందర్యని 'మర్యాద హద్దు' మీరి చూడ్డం చేశాడు.

సౌందర్య పక్కనున్న భార్య సరస-జగన్మోహనరావుకి అశోక వనంలో సీతని కపలాకాపే రాక్షస కన్యలా కన్పించింది.

జగన్మోహనరావు స్వీటు తింటూ, హాటు తింటూ వాటి పుట్టుపూర్వోత్తరాలు అడిగి, అవి సౌందర్య చేతిలో ఆ రుచులు సంపాయించుకున్నాయని తెలిసి మరింత ఉబ్బి తబ్బిబ్బయ్యాడు.

"రేపు నువ్వూ, నీ వైఫ్ మా ఇంటికి డిన్నర్‌కి రావాలి" అన్నాడు.

"ఎందుకు సార్! మీ అభిమానం చాలదా!" అన్నాడు విశ్వం.

"కాదు-ఇది నా ఇన్విటేషన్ కాదు-సరసది" అని, "అవునా కాదు సరసా!"

సరస- "యస్-యస్. యూ ఆర్ వెల్‌కమ్ విశ్వం" అంటూ ఇంగ్లీషులో పొయిట్రీ చెప్పబోయి మానేసింది.

జగన్మోహనరావు- "విశ్వాన్ని మీరే తీసుకురావాలి" అన్నాడు సౌందర్యతో.

సౌందర్య మర్యాదతో కూడిన నవ్వు నవ్వింది.

జగన్మోహనరావు తొమ్మిది గంటల వరకూ లోకాభిరామాయణంతో, కొత్త దంపతులన్న వివేకం లేకుండా, విశ్వాన్నీ సౌందర్యనీ

టార్ట్ చేసి, స్కూటర్ తను ఎక్కి వెనక సరసని ఎక్కించుకుని తిరిగో పారి సౌందర్యని చూసి శెలవు తీసుకున్నాడు.

"తిన్నాడు దేవుడు" విశ్వం అన్నాడు.

"ఏం ఆఫీసరండీ! వాడి మొహం చూస్తే భయంవేస్తోంది. ఆ చూపు లేనిటి - పక్కన పెళ్ళాం వుందని లేదు...."

"చాలా మంచివాడు ఆయన."

"మంచివాడంటే పరాయివాడి పెళ్ళాన్ని చూపుతో కోత కొయ్యడమా?"

"అదేం కాదు. కొంచెం మందు పుచ్చుకుని వుంటాడు."

"ఆయనకి ఏమన్నా జబ్బా?"

"జబ్బు కాదు సౌందర్యా! డ్రింక్. కొంచెం బ్రాందీయో, విస్కీనో సేవించి వుంటాడు. దాంతో నిషా వచ్చింది. పైగా అప్సరసని కన్పించావ్. కన్ను చెదిరి వుంటుంది."

"ఏపి ట్టే ంది...."

"మందేమిటి! స్త్రీలింగంకాదు- పుంలింగం ఆయన."

"ఆయన కాదు- ఆయన అలవాటు"

"సరేరా, మదవతీ అన్నారు పెద్దలు."

"ఏం? రాత్రికి పస్తు పడుకోవాలని వుందా?" కోపంగా అంది సౌందర్య.

"క్షమించు మానవతీ— క్షమించు!"

♦ ♦

విశ్వానికీ, సౌందర్యకీ గుమ్మంలోనే స్వాగతం పలికాడు జగన్మోహనరావు. ఇంటి లోపలికి తీసుకు వెళ్ళాడు. డ్రాయింగ్ రూమ్ డిమ్ లైట్ల మధ్య సర్వాంగ సుందరంగా వుంది.

ఓ సోఫాలో విశ్వం, సౌందర్య కూర్చున్నారు.

జగన్మోహనరావు పది నిముషాలు రకరకాలుగా కొత్త దంపతుల్ని ప్రశ్నల వర్షంలో ముంచెత్తి ఆ పైన, "సరసా! గెస్ట్ లొచ్చారు" అంటూ కేక వేశాడు.

లోపలినుంచి సరస వచ్చింది. స్లీవ్ లెస్ జాకెట్, ఉలిపిరకాగితం లాంటి చీర, అజంతా సిగముడి, మొహానికి మేక్స్ ఫాక్టర్-ఆ పైన పౌడర్, పెదాలకు లిప్ స్టిక్.

సినిమా తారలు భయపడేటట్టు, ఉలిక్కిపడేటట్టుగా తయారయి వచ్చింది.

"చాలా సంతోషం!"

"ఆవిడ్ని లోపలకు తీసుకు వెళ్లు."

"కమిన్ సౌందర్యా!" అంది సరస.

సౌందర్య లేచి లోపలికు వెళ్ళింది.

జగన్మోహనరావు ఆడవాళ్ళు వెళ్ళిన తర్వాత—విశ్వావిని ఆమె భార్య గురించీ, పెళ్ళి గురించీ అడి గాడు. తన చదువు, తన పెళ్ళి, తవచ్చిన రిసెప్షన్‌గురించి చెప్పాడు. ఆ తర్వాత లేచి ఫ్రిజ్ తెరిచి నాలుగు కిరసనాయిల్ సైజు సీసాలు తెచ్చి బల్ల మీద పెట్టి, "ఇవి మనకు" అన్నాడు.

విశ్వావికి అవి లోపల భూతాల్ని ఇంపుకున్న మాయ సీసాల్లా కన్పిం చాయి

జగన్మోహనరావు రెండు గ్లాసుల్లో విస్కీ వింపి, "ఇది ఫారిన్ స్టఫ్. నా ఆంతరంగిక మిత్రు లకే ఇది పరిమితం" అన్నాడు.

"నాకు అలవాటు లేదు సార్!"

"ఇది పుట్టుకతో అలవాటయ్యేం దుకు అందం కాదు చదివి, ప్రపంచం చూసి, బావలు అనుభ వించి, పెంపొందడం అనే తత్వం వంటబట్టిన తర్వాత చేసుకోవల్సిన అలవాటు"

విశ్వా మాట్లాడ లేకపోయాడు.

"టేక్ ఇట్!"

విశ్వావికి జగన్మోహనరావులో ఆఫీసర్ కన్పించాడు. కాదవలేక పోయాడు. అందుకే జగన్మోహన రావు- కాదంటూన్నా విశ్వంచేత నాలుగురౌండ్‌లు కొట్టించాడు.

విశ్వావికి తూలుపు వచ్చింది. జగన్మోహనరావుకు నవ్వువచ్చింది. విశ్వావికి హైకం వచ్చింది. జగ న్మోహనరావుకు వెర్రి ఆలోచన వచ్చింది. జగన్మోహనరావు లేచాడు లోపలికి వెళ్ళేటందు సరాసరి సీసా ఎత్తి పటించాడు - పూటుగా. ఒళ్ళు తెలియలేదు.

* * *

"స్వీట్స్ తిను!"

"తిన్నవి చాలండీ!"

"కొంచెం హాట్!"

"అబ్బే!"

సరస సౌందర్య పక్కన కూర్చుంది. సరస పక్కన రెండు గ్లాసులు ఉన్నాయి సౌందర్యకన్నా ముందు సరస ఓ గ్లాసు తాగింది. తాగిన తర్వాత సౌందర్యవైపు చూసింది. అప్పుడు సౌందర్యకు సరసలో తాటకి కన్పించింది. శూర్పణక కన్పించింది.

"ఇది తీసుకో" అంది కుర్చీ బేక్‌కు తల ఆనిస్తూ.

సౌందర్య తాగినట్టు నటించింది. నటించినందుకే వాసనకి ముక్కులు ఎగిరిపోయాయి.

నరస నణుక్కుంటోంది — తనలో తను. కూనిరాగాలు తీస్తోంది. హమ్మింగ్ చేస్తోంది.

సౌందర్య దిక్కులు తోచక చూస్తోంటే తలుపుతీసుకునివస్తున్న జగన్మోహనరావు కన్పించాడు. తాగిన కళ్ళలో ఎరుపు, నడకలో అతృత.

నరస దగ్గరకువచ్చి పక్క కుర్చీలో కూర్చోబోయి తూలాడు. సౌందర్య కుర్చీ దిగి తలవంచుకుని మోకాళ్ళమీద కూర్చుంది.

"సౌందర్యా! హవ్ ఆర్ యూ?" అంటూ నరస చేతులు పుచ్చుకున్నాడు.

"యూ ఆర్ నేంజిల్" అంటు న్నాడు. గొణుక్కుంటున్నాడు.

సౌందర్య మోకాళ్ళమీద పాకుతూ తలుపుతీసుకుని డ్రాయింగ్ రూమ్‌లోకి వెళ్ళింది.

అక్కడ సోఫాలో తలవాల్చి పడుకున్న విశ్వం కన్పించాడు. సౌందర్యకు భయంతోపాటుఏడుపు, ఏడుపుతోపాటు నిస్సహాయత వచ్చాయి. పుట్టబోను జ్ఞాపకం వచ్చింది. ఏడుపును ఆపుకుంది. భయాన్ని విదిలించుకుంది.

"లేవండీ! మనంవెళ్ళిపోదాం."

విశ్వం మాట్లాడలేదు.

సౌందర్య కాసేపు ఆలోచించి లేచి, వీధి తలుపు తీసుకుని బయట పడింది.

పడగదిలో జగన్మోహన్ ఇంకా నరసని 'సౌందర్యా! మైడియర్!' అంటూ కాళ్ళ దగ్గరపడి ప్రతిమ లాడుకుంటున్నాడు.

నరసకు మెలకువ కాని మగత లాంటిది వచ్చింది.

పాదాలు తాకుతూన్న చేతుల స్పర్శ తెలుస్తోంది

చిన్నగా గొణుక్కుంటూన్న ట్టుగా "విశ్వం! డోంట్ లీవ్ మీ" అంది ప్రేమగా చేతుల కందిన జగన్మోహనరావు తల నిమురుతూ.

జగన్మోహనరావుకు అంత నిషాలో ఓ కదలిక వచ్చింది. స్వాధీనంలో లేని అవయవాల్ని చేతన లోకి తెచ్చుకుంటూ మూసుకుపోయే కళ్ళని బలవంతగా తెరిచి చేతుల కందిన కుర్చీ కాలుని పట్టుకుని లేస్తూ మరోసారి చూశాడు నరస! అతనికి ఏం అర్థం కాలేదు. జరిగింది అర్థం చేసుకుందుకు ప్రయత్నం చేశాడు. నరస నోటి వెంట ఇంకా 'విశ్వం-విశ్వం' అని నణుగుడు వినబడు తోంది.

జగన్మోహనరావుకు అప్పుడు నరసమీద కోపం రాలేదు. భర్తగా జలసీ పుట్టలేదు. జాలిగా నరసని ఓ సారిచూసి. నరస భుజంమీద

చెయ్యివేసి తనని తను సంభాళించు కుంటూ సరసని నడిపించుకుని వెళ్ళి మంచంమీద పడుకోబెట్టాడు.

కొన్ని క్షణాల క్రితం ప్రవర్తన, భావన ఇంకా మెదడులోంచి తొలగి పోలేదు-గుర్తు కొచ్చింది పైగా. క్షణం చుట్టూ చూశాడు. ఎవరూ కనబడలేదు. డ్రాయింగ్ రూమ్‌కు వెళ్ళాడు. సోఫాలో మగతలో ఉన్న విశ్వం కన్పించాడు. టేబిల్ మీద జరిగిన, గడిచిపోయిన విష ఘడియలకు గుర్తుగా ఖాళీ సీసాలు, గ్లాసులు, చిప్స్ చిందర వందరగా కన్పించాయి.

జగన్మోహనరావుకు సౌందర్య గుర్తొచ్చింది కళ్ళు, నుదురూ ఓ సారి చేతుల్తో రుద్దుకుని సోఫా వెనక చూశాడు. లోపలికివెళ్ళి ఇల్లంతా వెదికాడు. దొడ్లో చూచాడు. తిరిగి హాల్లోకి వచ్చాడు.

జగన్మోహనరావుకు జరిగిన తప్పిదంతోపాటు ఎదురయిన అవ మానం కూడా కళ్ళముందు దర్శనం యిస్తోంది. గేరేజ్ తలుపుతీసి తల్లీ-పిల్లల్లా పక్కపక్కనన్న కారూ-స్కూటర్‌నీ చూసి, కారుని బయ టకు తీశాడు. కారుని గుమ్మం ముందుపెట్టి, డ్రాయింగ్ రూమ్‌లో పడున్న విశ్వాన్ని లేవదీసి నడి పించుకుని కారు వెనక సీట్లో పడుకో బెట్టాడు జగన్మోహనరావు.

జగన్మోహనరావుకు చెమటలు పట్టాయి. చుట్టూ చూశాడు. తెల తెలవారబోతోంది. చీకటి వెలుగుల మధ్య విశ్వబ్దం వ్యాపిసలాడుతోంది.

కారు స్టార్టుచేశాడు. పది నిము షాల్లో కారు విశ్వం ఇంటి ముందు ఆగింది.

జగన్మోహనరావు కారుదిగాడు. విశ్వం ఇంటిలో లైటు వెలుగు తోంది. విశ్వాన్ని కారులోంచిదింపి నడిపించుకుని వెళ్ళి తలుపు తట్ట బోయాడు.

దగ్గరగా వేసున్న మూలంగా తలుపులు ఇట్టే తెరుచుకున్నాయి. అసందర్భంగా వేసిన నాలుగు అడుగులకు, బూట్లు చేసిన చప్పు డుకు-పడగ్గది గడప నానుకుని కూర్చుని, కూర్చున్నట్లే నిద్రలో మునిగిన సౌందర్య ఉలిక్కిపడి లేచింది.

కల చెదిరినట్టుగా - వాస్తవం కూడా కలలా భయంకరంగా కన్పిం చినట్లు సౌందర్య కళ్ళు వెలవెల బోయాయి.

చటుక్కున లేచి, పమిట సర్దు కుంది.

పరాయి మొగవాడి చేతులమధ్య గాలికూగే కొమ్మలా వున్న మొగుడ్ని చూసి తలదించుకుంది.

"మంచం వాల్చండి!" అన్నాడు జగన్మోహనరావు.

సౌందర్య అక్కడే వున్న మడత మంచం వాల్చి, తలగడ పెట్టింది.

జగన్మోహనరావు మంచంమీద విశ్వాన్ని పడుకోబెట్టి, ఏదో చెప్పాలన్నట్టుగా సౌందర్యని చూచాడు.

సౌందర్య తల వంచుకుని భర్త వైపు చూస్తూ కన్పించింది.

జగన్మోహనరావు వెను తిరిగాడు-అక్కడినుంచి.

"అతనికి మెలకువ వస్తుంది. తంగారు పడకండి" అన్నాడు.

సౌందర్య జవాబు చెప్పలేదు.

"విశ్వం చాలా బుద్ధిమంతుడు. నా బలవంతంమీద తాగాడు-తప్పు నాది" అనేసి వీధిలోకి అడుగులు వేశాడు జగన్మోహనరావు.

సౌందర్య మళ్ళీ మాట్లాడలేదు. కారు స్టార్టు అయిన చప్పుడు విని పించిన తర్వాత నాలుగు అడుగుల్లో వెళ్ళి వీధి తలుపు గడియపెట్టింది.

తిరిగి విశ్వం దగ్గరకు వెళ్ళి మంచంమీద కూర్చుంది. దుఃఖం తెరలు తెరలుగా రావడం మొదలు పెట్టింది. పమిట కొంగుతో కళ్ళు వత్తుకుంది.

విశ్వం పక్కకి వత్తిగిల్లాడు. సౌందర్య మంచం మీద నుంచి దిగి దుప్పటి సరిజేయబోయింది. విశ్వం లాల్చీ జేబులోంచి చిన్న కాగితం బయటపడింది.

సౌందర్య కాగితం విప్పింది.

"విశ్వం! నిన్నరాత్రి చాలా ఘోరం జరిగింది. మరి కొంచెం అయితే ఆ ఘోరం విపరీతంగా కూడా మారేదేమో! నా అదృష్టం కొద్దీ తప్పిపోయింది. నా బలహీనత నీకూ తెలుసు-నాకూ తెలుసు. కానీ నాలాగే ఇతరులకు కూడా బలహీనత లుంటాయనీ, అవి మన కళ్ళబడితే, చెవుల్ని తాకితే ఆ బాధ ఎలా వుంటుందో నిన్నరాత్రే అను భవానికి వచ్చింది. తాగినవాడికి నీతి వుండను. వాడు రాక్షసుడవుతాడు! కానీ ఆ రాక్షసుడు చాలా బల హీనుడు.

మామూలు మనుషులు తాగిన వాళ్ళని క్షమించాలి. నువ్వేకాదు-నీ శ్రీమతి కూడా నన్ను క్షమిం చాలి నీ భార్య నీతో చెప్పిన విష యాలు విన్న తర్వాత నువ్వు నన్ను క్షమించవేమో! అలా అయిన పక్షంలో నరకను నేనూ క్షమించ లేను ఎందుకని అడక్కు! నిన్న రాత్రి ని-మన కుటుంబాలు మర్చిపో గల్గితే, ఇక నే నెప్పుడూ తాగనని మాటిస్తున్నాను.

—జగన్."

★